www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 125 | హైదరాబాద్ | గురువారం | 24-07-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## తెలంగాణలో పలు జిల్లాలకు అత్యంత భారీ వర్ష హెచ్చరిక





**హైదరాబాద్ జూలై 22 (సిద్దిపేట పవర్):**

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ (IMD) అత్యంత భారీ వర్ష హెచ్చరిక (Heavy Rain Alert) చేసింది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే వీలుందని పేర్కొంది.

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.







డా|| పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే - జనగామ నియోజకవర్గం

www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## తెలంగాణలో పలు జిల్లాలకు అత్యంత భారీ వర్ష హెచ్చరిక




**హైదరాబాద్ జూలై 22 (సిద్దిపేట పవర్):**

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ (IMD) అత్యంత భారీ వర్ష హెచ్చరిక (Heavy Rain Alert) చేసింది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 20 సెంటీమీటర్ల కు పైగా వర్షపాతం నమోదయ్యే వీలుందని పేర్కొంది.

నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమ కొండ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.

సంపుటి: 01 సం చిక: 125

## కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..!

కాంగ్రెస్ దూత ఫోన్‌కూ తప్పని సర్కారీ ట్యాపింగ్!

ఆరుగురు మంత్రులు 25మంది ఎమ్మెల్యేల ఫోన్లకూ 'దొంగచెవులు'

అధిష్ఠానం పెద్దలతో ఏం మాట్లాడుతున్నారో వినేందుకు నిఘా

సన్నిహితులు, కుటుంబీకుల ఫోన్‌కాల్స్ ఎత్తడానికీ నేతల జంకు

సిగ్నల్ యాప్, ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుకుంటున్న ముఖ్యులు



## మెడికల్ యూజీ, పీజీ పరీక్షల్లో జంబ్లింగ్

ఇప్పటివరకు సొంత కాలేజీల్లోనే పరీక్షలు

దీనివల్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు

వచ్చే ఏడాది నుంచి జంబ్లింగ్ అమలుకు నిర్ణయం!

కాళోజీ వర్సిటీ వినతికి ప్రభుత్వం కూడా సమ్మతి




## బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదన్న అర్వింద్

మధ్యప్రదేశ్‌లో వరుసగా బీసీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారని వెల్లడి

మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా





## రానా దగ్గుబాటికి మరోసారి నోటీసులు జారీ చేసిన ఈడీ

షూటింగ్ కారణంగా విచారణకు హాజరు కాలేనన్న రానా

ఆగస్టు 11న కచ్చితంగా హాజరు కావాలంటూ ఈడీ మరో నోటీసు

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో నలుగురు సినీ ప్రముఖులకు నోటీసులు

## ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ..

లోకల్ బాడీ ఎన్నికలపై గులాబీ పార్టీ నజర్

అభ్యర్థులపై నేతలు ఏకాభిప్రాయానికి రావాలి

కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలంటే 'స్థానికం' కీలకం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






## బొగత జలపాతం తాత్కాలిక మూసివేత... ఆ జలపాతాలు శాశ్వత మూసివేత

ఈ నెల 26వ తేదీ వరకు

తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం

కుండపోత వర్షాల కారణంగా పరవళ్లు తొక్కుతున్న జలపాతం

భద్రతా కారణాల దృష్ట్యా మూసివేత

ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాల శాశ్వత మూసివేత

## మహిళలు రూ.6680 కోట్లు ఆదా చేసుకున్నారు..

టీఎస్ ఆర్టీసీ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు

ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు

రాష్ట్ర మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి శుభాకాంక్షలు





## ట్రంప్ 25 సార్లు అన్నారు

ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య

కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ

కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య



## కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం

అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి

సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లను తీసేశాకే తెలంగాణలో మాట్లాడాలని డిమాండ్

తమ రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదన్న రేవంత్ రెడ్డి




## డిగ్రీ ఫిజిక్స్.. ఏఐ ట్రెండ్స్


డిగ్రీ ఫిజిక్స్ సిలబస్‌లో మార్పులు

ఏఐతో అనుసంధానం చేసే చాప్టర్స్

వైద్య రంగంలో విద్యార్థులను నిలబెట్టేలా సిలబస్

ఆమోదం తెలిపిన వర్సిటీలు





## మహిళలు రూ.6680 కోట్లు ఆదా చేసుకున్నారు..


- టీఎస్ ఆర్టీసీ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు
- ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు
- రాష్ట్ర మహిళలకు డిప్యూటీ సీఎం భట్టి శుభాకాంక్షలు

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.

'200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసింది' అని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు.

ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటుంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీవలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుంది' అని డిప్యూటీ సీఎం తెలిపారు.



## బొగత జలపాతం తాత్కాలిక మూసివేత...

### ఆ జలపాతాలు శాశ్వత మూసివేత

- ఈ నెల 26వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షా లు కురిసే అవకాశం
- కుండపోత వర్షా ల కారణంగా పరవళ్లు తొక్కుతున్న జలపాతం
- భద్రతా కారణాల దృష్ట్యా మూసివేత
- ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాల శాశ్వత మూసివేత

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

తెలంగాణలోని ప్రముఖ బొగత జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని తెలంగాణ అటవీ శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున, ములుగు జిల్లాలోని వాజేడు వద్ద ఉన్న బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

ఈ నెల 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు జలపాతం మూసి ఉంటుందని ములుగు జిల్లా అటవీ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అలాగే, ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను శాశ్వతంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. పర్యాటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ సూచనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.



# కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం

- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి
- సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లను తీసేశాకే తెలంగాణలో మాట్లాడాలని డిమాండ్
- తమ రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు.

ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు.

రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు.



ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు.

పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

## మెడికల్ యూజీ, పీజీ పరీక్షల్లో జంబ్లింగ్

- ఇప్పటివరకు సొంత కాలేజీల్లోనే పరీక్షలు
- దీనివల్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు
- వచ్చే ఏడాది నుంచి జంబ్లింగ్ అమలుకు నిర్ణయం!
- కాళోజీ వర్సిటీ వినతికి ప్రభుత్వం కూడా సమ్మతి

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో వైద్య విద్యపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని ఇప్పటికే నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం.. ఎంబీబీఎస్, మెడికల్ పీజీ పరీక్షలు, ప్రాక్టికల్స్ అన్నీ సొంత కళాశాలలనే పరీక్ష కేంద్రాలుగా మార్చి నిర్వహిస్తున్న విధానాన్ని మార్చాలని భావిస్తోంది. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు జరుగుతున్న పరీక్షల తరహాలో జంబ్లింగ్ విధానంలో పరీక్ష కేంద్రాలను ఇతర మెడికల్ కళాశాలల్లోకి మార్చాలని ప్రాథమికంగా నిర్ణయించారు. కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం కూడా ప్రభుత్వానికి ఈ మేరకు నివేదిక పంపినట్లు తెలిసింది.

వచ్చే ఏడాది ఎంబీబీఎస్, పీజీ పరీక్షల నుంచే ఈ జంబ్లింగ్ విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 34 ప్రభుత్వ, 26 ప్రైవేటు, డీమ్డ్ యూనివర్సిటీ పరిధిలో రెండు మెడికల్ కళాశాలలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి మరో రెండు ఉన్నాయి. ఎంబీబీఎస్, బీడీఎస్‌తో పాటు పీజీ మొదటి సంవత్సరం నుంచి చివరి సంవత్సరం వరకు పరీక్షలన్నీ ఆయా సొంత కళాశాలల్లోనే నిర్వహిస్తున్నారు. దీంతో పరీక్షల్లో అవకతవకలు సర్వసాధారణంగా మారాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి.

మాస్ కాపీయింగ్‌తోపాటు ప్రాక్టికల్స్ ఫాల్స్‌గా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో జంబ్లింగ్ విధానంలో పక్క జిల్లాల్లోని ప్రైవేటు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా మార్చాలని నిర్ణయించినట్లు తెలిసింది. చిన్న జిల్లాల్లో కూడా ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉండడం, అన్ని చోట్ల ప్రాక్టికల్స్ కోసం ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉండడంతో జంబ్లింగ్ విధానం కష్టం కాదని విశ్వవిద్యాలయం నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం.

**ప్రైవేటు కాలేజీల నుంచి వ్యతిరేకత!**

జంబ్లింగ్ విధానంలో వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వ కళాశాలల నుంచి పెద్దగా అభ్యంతరాలు వచ్చే అవకాశం లేదు. కానీ ప్రైవేటు కళాశాలల నుంచే వ్యతిరేకత వస్తుందని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం, ప్రభుత్వం భావిస్తున్నాయి. ఇటీవల ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ నిబంధనల మేరకు మౌలిక వసతులు, మెడికల్ ప్రాక్టీస్ సదుపాయాలు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు యూనివర్సిటీ వీసీ, ఇతర వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడాన్నే జీర్ణించుకోక ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు.


అయినా ఇప్పటివరకు 12 మెడికల్ కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇదే పద్ధతిలో ప్రైవేటు కళాశాలలు వ్యతిరేకించినా, జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, వచ్చే సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారని సమాచారం. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని కాళోజీ నారాయణరావు విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి ధ్రువీకరించారు.




## రానా దగ్గుబాటికి మరోసారి నోటీసులు జారీ చేసిన ఈడీ

- షూటింగ్ కారణంగా విచారణకు హాజరు కాలేనన్న రానా
- ఆగస్టు 11న కచ్చితంగా హాజరు కావాలంటూ ఈడీ మరో నోటీసు
- బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో నలుగురు సినీ ప్రముఖులకు నోటీసులు

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**



బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీ నటుడు రానా దగ్గుబాటికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని రానా ఈడీని కోరారు. ఈ నేపథ్యంలో ఈడీ ఆయన విజ్ఞప్తిని మన్నించి, మరో తేదీని ఖరారు చేసింది. ఆగస్టు 11న తప్పకుండా విచారణకు హాజరు కావాలని తాజా నోటీసుల్లో పేర్కొంది.

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీ లాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో రానాతో పాటు సినీ నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

ఇంతకుముందు ఇచ్చిన నోటీసులు ప్రకారం రానా (జులై 23) విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే, ఆయన ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు, సినిమా షూటింగ్‌ల కారణంగా విచారణకు హాజరు కాలేనని, కొంత గడువు కావాలని రానా కోరారు. ఆయన విజ్ఞప్తికి ఈడీ అంగీకరించింది. మంచు లక్ష్మి కూడా విచారణకు హాజరు కావడానికి సమయం కోరారు.

## ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ..

- లోకల్ బాడీ ఎన్నికలపై గులాబీ పార్టీ నజర్
- అభ్యర్థులపై నేతలు ఏకాభిప్రాయానికి రావాలి
- కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలంటే 'స్థానికం' కీలకం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్‌కు ప్రీ ఫైనల్స్ లాంటివని.. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మళ్ళీ కేసీఆర్ ముఖ్యమైన కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమని స్పష్టం చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్నారు. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు.. పార్టీ పరంగా ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా కొట్లాడుతాం.. అభ్యర్థులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ క్యాడర్ కాంగ్రెస్ హామీలు, మోసాలు చెప్పాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టకుంటే భవిష్యత్తులో మళ్ళీ నష్టపోతామన్నారు. బాల్కొండలో పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ దారుణమని.. రేషన్ కార్డులు ఇవ్వటం గొప్ప పని కాదు.. అది ప్రభుత్వం బాధ్యత అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు.

మల్కాజిగిరి లో ఇద్దరు కాంగ్రెస్ గుండాలు ప్రవర్తనకు బుద్ధి చెప్తామని కేటీఆర్ అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తే.. కాంగ్రెస్ గూండాలు లైన్ లోకి వస్తారన్నారు. "ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు .. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ. ఆరు గ్యారంటీల్లో. మూడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఒక్కో ముసలమ్మకు రేవంత్ ప్రభుత్వం 40వేల బాకీ ఉంది. పాలిచ్చే బర్రెను కాదని.. ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు భావిస్తున్నారు. నాట్లు అప్పుడు కాకుండా.. ఓట్లు అప్పుడు రైతుబంధు వేసి సంబురాలు చేసుకోమంటున్నారు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత లేక.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై పడి ఏడుస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఒక్క సీటును కూడా గెలవనీయం. ఎవరు గాడిదో.. ఎవరు గుర్రమో ప్రజలకు అర్థమైంది. మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం చేస్తాం." అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## డిగ్రీ ఫిజిక్స్.. ఏఐ ట్రెండ్స్

- డిగ్రీ ఫిజిక్స్ సిలబస్‌లో మార్పులు
- ఏఐతో అనుసంధానం చేసే చాప్టర్స్
- వైద్య రంగంలో విద్యార్థులను నిలబెట్టేలా సిలబస్
- ఆమోదం తెలిపిన వర్సిటీలు

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**


డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థి ఇక నుంచి కేన్సర్ చికిత్సలో కీలక పాత్ర పోషించబోతున్నాడు. హృద్రోగ చికిత్సలో ఎలక్ట్రికల్ వేవ్స్ మెకానిజం అందించబోతున్నాడు. బీఎస్సీ డిగ్రీ చేసిన విద్యార్థులే వైద్య రంగంలోని టెక్నికల్ విభాగంలో చక్రం తిప్పే వీలుంది. ఈ దిశగా డిగ్రీలో ఫిజిక్స్ పాత్రను తీర్చిదిద్దుతున్నారు. సిలబస్ మార్పుపై ఉన్నత విద్యా మండలి చైర్మన్ నేతృత్వంలోని కమిటీ కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. మారిన సిలబస్‌కు మంగళవారం మండలిలో జరిగిన సమావేశంలో ఆమోదం తెలిపారు.

ఇక నుంచి అన్ని యూనివర్సిటీల్లోనూ ఫిజిక్స్ సిలబస్ ఒకే విధంగా ఉంటుంది. పాత చాప్టర్లన్నీ నవీకరించి అందించబోతున్నారు. ప్రతి చాప్టర్‌లోనూ కాలానుగుణంగా వస్తున్న మార్పులను తీసుకొచ్చారు. డిజిటల్ విధానాలను ఇందులో జోడించారు. తరగతి బోధనే కాకుండా, అనుభవ పూర్వకమైన విద్యా విధానం ఈ ఏడాది నుంచి అందుబాటులోకి రాబోతోంది. సంప్రదాయ డిగ్రీ కోర్సులు కూడా ఉపాధికి బాటలు వేయాలన్న లక్ష్యంతో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేశారు.

**మెకానిక్స్‌లో మజా**

డిగ్రీ ఫిజిక్స్‌లో మెకానిక్స్ అండ్ ఆస్కిలేషన్స్ కీలకమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో వైద్య పరికరాలు పనిచేస్తున్న ఈ కాలంలో దీని ప్రాధాన్యత ఎక్కువే. ఎనర్జీ, రొటేషనల్ మోషన్, తరంగ దైర్ఘ్యం వంటి చాప్టర్స్ ప్రధానమైనవి. న్యూటన్ లా ఆధారంగా ఉండే ఈ చాప్టర్‌ను మరింత సరళీకరించారు.

ఏఐతో పనిచేసే యంత్ర పరికరాలకు అనుగుణంగా సిలబస్‌లో ప్రాక్టికల్ వర్క్ జోడించారు. దీంతో విద్యార్థి కార్పొరేట్ వైద్య రంగంలో యంత్ర పరికరాల నిర్వహణలో మంచి ఉపాధి అవకాశాలు పొందే వీలుంది. తరంగాలు, ఎలక్ట్రానిక్స్ కదలికలు వంటి మార్పులను రికార్డు చేసే రేడియేషన్ ఫిజిక్స్‌ను ఈసారి అత్యాధునిక టెక్నాలజీకి అనుసంధానం చేస్తూ అందించబోతున్నారు.




**మోడ్రన్ ఫిజిక్స్‌లో మెరుపులు**

విద్యుత్ రంగంతోపాటు అత్యాధునిక లేబొరేటరీల్లో పనిచేసే యంత్ర పరికరాలకు ఆయువు పట్టు మోడ్రన్ ఫిజిక్స్. ఏఐ వచ్చిన తర్వాత అటామిక్, సబ్ అటామిక్ లెవల్స్‌ను బేరీజు వేసే విధానం పూర్తిగా మారిపోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మోడ్రన్ ఫిజిక్స్‌లో ప్రాక్టికల్ వర్క్‌ను పెంచబోతున్నారు.

అత్యాధునిక యంత్రాల్లో క్వాంటం మెకానిక్స్‌ను పరిశీలించేలా ప్రాజెక్టు వర్క్ పెంచుతున్నారు. అణు ఇంధన రంగంలో వచ్చిన మార్పులను గమనించేలా న్యూక్లియర్ ఫిజిక్స్ చాప్టర్స్, సోలార్ ఎనర్జీ ట్రాకింగ్ విధానాల చాప్టర్స్‌ను డిగ్రీలో కొత్తగా నేర్చుకునే అవకాశం ఇక నుంచి ఉండబోతోంది.

**వేవ్స్, ఆప్టిక్స్‌లో వెరైటీ**

ఫిజిక్స్‌లో మరో కీలకమైన చాప్టర్ వేవ్స్ అండ్ ఆప్టిక్స్ పూర్తిగా ఉపాధికి బాటలు వేసేలా ఉండాలని నిపుణులు నిర్ణయించారు. తరంగాలు వాటి గతి, ధ్వని తరంగాలు, కాంతి వేగం, కాంతిలో మార్పులు తెలిపే ఈ చాప్టర్‌ను పూర్తిగా ఇప్పుడున్న టెక్నాలజీకి అనుసంధానం చేస్తారు. తరగతిలో కేవలం బోధన సాగితే, ప్రాక్టికల్ నాలెడ్జ్ మొత్తం ప్రధాన కంపెనీల ద్వారా నేర్చుకునే వీలుంటుంది. ఇలాంటి అనేక మార్పులతో కూడిన ఫిజిక్స్ సిలబస్ ఈ ఏడాది నుంచి అందుబాటులోకి రాబోతోంది

# ట్రంప్ 25 సార్లు అన్నారు

- ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య
- కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య



**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు.

"కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు.

భారత్‌పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.

# కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..!

- కాంగ్రెస్ దూత ఫోన్‌కూ తప్పని సర్కారీ ట్యాపింగ్!
- ఆరుగురు మంత్రులు 25మంది ఎమ్మెల్యేల ఫోన్లకూ 'దొంగచెవులు'
- అధిష్ఠానం పెద్దలతో ఏం మాట్లాడుతున్నారో వినేందుకు నిఘా
- సన్నిహితులు, కుటుంబీకుల ఫోన్‌కాల్స్ ఎత్తడానికీ నేతల జంకు
- సిగ్నల్ యాప్, ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుకుంటున్న ముఖ్యులు

**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ హద్దులు దాటిపోయిందా? అరడజను మంది మంత్రులు, పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు నిఘా నీడలో ఉన్నారా? ఏకంగా పార్టీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందా? ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన విషయాలను చాటుగా విన్నారా? ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. ముఖ్యనేత ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ విచ్చలవిడి ఫోన్‌ట్యాపింగ్‌తో అధిష్ఠానం కూడా ఆందోళనలో ఉన్నట్టు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎవరి ఫోన్లు ఎత్తాలన్నా నేతలంతా భయపడుతున్నారట, చివరికి కుటుంబ సభ్యులతోనూ రహస్యంగా మాట్లాడుకుంటున్నారని వినికిడి. మొత్తంగా ఫోన్‌ట్యాపింగ్ అంశం కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ఢిల్లీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందన్న అనుమానాలు పార్టీని కుదిపేస్తున్నాయి. కేంద్ర మంత్రి ఒకరు ఇటీవల జరిగిన బహిరంగ సమావేశంలో ఫోన్ ట్యాపింగ్ అనుమానాన్ని వ్యక్తంచేయడం ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూర్చుతున్నది.

**ఢిల్లీలో అంకురార్పణ**

విచ్చలవిడి ఫోన్ ట్యాపింగ్‌కు ఢిల్లీలో బీజం పడ్డట్టు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. ఈ ఏడాది మే నెలలో ముఖ్యనేత ఢిల్లీకి వెళ్లి అక్కడే మూడు రోజులు గడిపారు. చివరిరోజు ఎలాంటి అధికారిక కార్యక్రమాలు పెట్టుకోకుండా, ఇంటికే పరిమితమయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఏ క్షణమైనా పిలిచే అవకాశం ఉన్నదని, అందుకోసమే అధికారిక కార్యక్రమాలు పెట్టుకోకుండా పెద్దల పిలుపు కోసమే ఎదురుచూస్తున్నారని బయటికి ప్రచారం చేశా రు. కానీ ముఖ్యనేత ఆ రోజంతా రాష్ట్రానికి చెం దిన కొంతమంది పోలీసు అధికారులతో రహస్య సమావేశం జరిపినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమ పనితీరుపై ఢిల్లీకి ఎలాంటి నివేదికలు వెళ్తున్నాయో, రాష్ట్రపార్టీ నేతలు ఎవ రెవరు అధిష్ఠానాన్ని సంప్రదిస్తున్నారో తనకు వివరాలు తెలియడం లేదని, ఢిల్లీలో ఉన్న ఎం పీలు కూడా పసిగట్టలేకపోతున్నారని ముఖ్యనేత ఆందోళన వ్యక్తంచేసినట్టు తెలిసింది. దీనికి అధికారులు స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్‌తో మాత్రమే ఇటువంటి వాటిని పసిగట్టగలమని చెప్పినట్టు సమాచారం. దీంతో 'ట్యాపింగ్ చేయవద్దని ఎవరు చెప్పారు?' అని ముఖ్యనేత ఎదురుప్రశ్నించినట్టు సమాచారం.

**అత్యాధునిక స్పైవేర్‌లతో నిఘా**

ఇజ్రాయెల్‌కు చెందిన స్పైవేర్ సాయంతో ట్యాపింగ్ జరుగుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి స్పైవేర్‌లను అసాధారణ నిఘా కార్యక్రమాల కోసం ప్రభుత్వరంగ నిఘా ఏజెన్సీ విభాగాలు ఉపయోగిస్తాయని చెప్తున్నారు. కానీ రాష్ట్ర ముఖ్యనేత తన కుర్చీ కాపాడుకోవటానికి ఈ స్పైవేర్‌లను పార్టీ నేతలపైనే ప్రయోగించినట్టు నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిఘా వర్గాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చూసే విభాగాల్లో నుంచి ప్రత్యేకంగా టీమ్‌ను ఏర్పా టు చేసి ట్యాపింగ్ చేయిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రంలోని మొత్తం ఆరుగురు మంత్రులు, 25మంది ఎమ్మెల్యేల ఫోన్లు రెగ్యులర్ ట్యాపింగ్ మాడ్యూల్‌లో పెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. మిగతావారి ఫోన్లను కూడా ర్యాండమ్ ట్యాపింగ్‌లో ఉంచినట్టు చెప్పుకుంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలే కాదు, పార్టీ పనితీరును పరిశీలించేందుకు వచ్చిన ఢిల్లీ దూత ఫోన్ కూడా ట్యాప్ చేశారనే ప్రచారం జరుగుతున్నది. సదరు నేత అధిష్ఠాన పెద్దలతో మాట్లాడినప్పటి విషయాలు, రాష్ట్ర పార్టీలో నాయకుల పనితీరు సంబంధించి తయారు చేసిన రహస్య నివేదికల సారం అంతా ముఖ్యనేతకు చేరిపోయిందనే ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం ఆ నేతకు కూడా తెలిసిపోయిందని, దీంతో తన ఫోన్‌నే ట్యాం పింగ్ చేయటంపై ఏకంగా ఢిల్లీ పెద్దలకు ఫిర్యా దు చేసినట్టు కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ పెద్దలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.



**యాపిల్.. అలర్ట్**

సైబర్‌నేరగాళ్లు కొందరు మీ ఫోన్‌ను లక్ష్యం గా చేసుకొని దాడి చేయటానికి ప్రయత్నిస్తున్నారంటూ శాసన మండలిలోని ఒక కీలక నేతకు యాపిల్ కంపెనీ నుంచి అలర్ట్ మెసేజ్ వచ్చినట్టు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులకు చెప్పినట్టు సమాచారం. అమెరికా లో ఉంటున్న తన కూతురు నిరుడు అత్యాధునిక యాపిల్ ఫోన్లు కొనుగోలు చేసి పంపిందని, ఈ ఫోన్ హ్యాకింగ్, ట్యాపింగ్‌ను అడ్డుకొని, వినియోగదారునికి అలర్ట్ మెసేజ్‌లు పం పిస్తాయని వివరించారట. దీంతో నేతలంతా అత్యాధునిక యాపిల్ ఫోన్లను కొనుగోలు చేయడంపై దృష్టిపెట్టినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి ప్రస్తుతం వాడుతున్న ఫోన్‌ను పూర్తిగా పక్కనబెట్టినట్టు సమాచారం. అవసరమైతే పీఏలు, సన్నిహిత నేతల ఫోన్ల నుంచి కాల్స్ చేస్తున్నట్టు సమాచారం. ముఖ్యనేతకు దగ్గరగా ఉంటున్న వ్యక్తి తన ఫోన్‌ను ట్యాప్ చేయటంపై ఆయన ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది.

**సిగ్నల్, ఫేస్‌టైమ్‌లోనే మాటలు**

ట్యాపింగ్ వ్యవహారంతో అధికారపార్టీకి చెందిన కీలక నేతలంతా అలర్ట్ అయినట్టు సమాచారం. ఈ దెబ్బతో కొంతమంది ఎమ్మెల్యేలు పాత సెల్‌ఫోన్స్ తీసేసి యాంటీ హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్ కలిగి ఉన్న అత్యాధునిక యాపిల్ ఫోన్లు కొంటున్నట్టు వారి సన్నిహితులు చెప్తున్నారు. మరికొంతమంది ఎమ్మెల్యేలు తమ ఫోన్లలో సిగ్నల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు సమాచారం. 60 శాతం మంది మంత్రులు కనీసం కుటుంబ సభ్యు ల కాల్స్ అయినా సిగ్నల్ లేదా యాపిల్‌కు చెందిన ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుతున్నట్టు తెలిసింది. నేరుగా వస్తున్న ఏ కాల్‌స్‌ను కూడా వారు స్వీకరించటం లేదని తెలిసింది. ఇటీవల ఉత్తర తెలంగాణకు చెందిన ఎమ్మె ల్యే దక్షిణ తెలంగాణకు చెందిన ఒక మంత్రితో మాట్లాడేందుకు పదేపదే ప్రయత్నం చేసి నా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదట. దీంతో సదరు ఎమ్మెల్యే ఆ మంత్రి సన్నిహితునికి ఫోన్ చేసి 'ఏదైనా మీటింగ్‌లో ఉన్నారా?' అని అడగగా, సిగ్నల్ యాప్ ద్వారా కానీ, ఫేస్‌టైమ్ ద్వారా కానీ కాల్ చేయండి అని సూచించినట్టు తెలిసింది. ఆ ఎమ్మెల్యే అప్పటికప్పుడు సిగ్నల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని మంత్రికి ఫోన్ చేయగా, అప్పుడు ఎత్తి మాట్లాడినట్టు సమాచారం.










# చేర్యాల లో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్

**చేర్యాల, జూలై 23 (సిద్దిపేట పవర్)** సిద్దిపేట కలెక్టర్ హైమావతి బుధవారం చేర్యాలలో పర్యటించారు..మొదట ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి రిజిస్టర్ లు సరిగ్గా మెయింటైన్ చేయనందున సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు, తరువాత రోగులతో మాట్లాడి అన్ని సౌకర్యాల గురించి ఆరా తీశారు...కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ను కూడా తనిఖీ చేశారు..అలాగే ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని, గోడౌన్ కూడా సందర్శించి మందులను పరిశీలించి వారికి పలు సూచనలు అందించారు..అదే విధంగా చేర్యాల పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లకి జరిగిన భూమి పూజలో పాల్గొని, ఇల్లు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు...కలెక్టర్ వెంట స్థానిక అధికారులు, పోలీసులు పాల్గొన్నారు..

# చిన్నారి వైద్యానికి హరీశ్ రావు ఆర్థిక సాయం

**నంగునూరు, జులై 23 (సిద్దిపేట పవర్)**

వాటర్ హీటర్ లో పడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరబోయిన పోచయ్య మనవరాలు చిన్నారి శ్రీహన్వి (గౌరబోయిన నగేశ్ కుమార్తె)కు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్ ద్వారా తక్షణ సహాయం కింద రూ.25 వేలను పంపించారు. నంగునూరు గ్రామానికి చెందిన గౌరవ బోయిన పోచయ్య కుమారుడు నగేశ్ కూతురు చిన్నారి శ్రీహన్వి (18 నెలల పాప) మూడు రోజుల కిందట ఇంట్లో ఆడుతూ వాటర్ హీటర్ లో ప్రమాదవశాత్తు పడింది. దీంతో పాపకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు పాపని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు బుధవారం నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చింతల(మంత్రి) రాంరెడ్డి, ఉల్లి మల్లయ్య, ఆకుబత్తిని రాము, కొండిల్ల రాజు, చౌదరి సంపత్ యాదవ్ లు బుధవారం ఆసుపత్రికి వెళ్లి హరీశ్ రావు పంపిన రూ.25 వేలు శ్రీహన్వి తండ్రి నగేశ్ కు అందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. శ్రీహన్వి తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



## బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదన్న అర్వింద్

- మధ్యప్రదేశ్‌లో వరుసగా బీసీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారని వెల్లడి
- మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



**హైదరాబాద్ జూలై 23(సిద్దిపేట పవర్):**

బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా ఆసక్తికరంగా స్పందించారు.

బీజేపీలో కుల రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ నాయకుడు శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్‌లో ఇరవై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన తర్వాత కూడా అక్కడ బీసీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమించారని తెలిపారు.

బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో బీసీ నేతలే ముఖ్యమంత్రులుగా ఉన్నారని ఆయన వెల్లడించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన అన్నారు. ఆరు నెలల్లోనే పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని జోస్యం చెప్పారు. మీరు ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడగగా, తనను అభిమానించే వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్
- బాధిత కుటుంబానికి 1,50,000 LOC అందచేత

**చేర్యాల, జూలై 23 (సిద్దిపేట పవర్)** చేర్యాల పట్టణ కేంద్ర గీత కార్మిక సామాజిక వర్గ కుటుంబానికి చెందిన బూరగోని హరి కుమారుడు వెంకటేశ్ మూత్ర నాళాల సంబంధిత సమస్యతో బాధపడుతుండగా, స్థానిక చేర్యాల కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్ష యాభై వేల రూపాయల (1,50,000) LOC మంజూరు చేయించారు. అట్టి LOC మంజూరు పత్రాన్ని వారికుటుంబసభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు .ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూCMRF(LOC )ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు



# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**నంగునూరు జూలై 23 ( సిద్దిపేట పవర్)**

నంగునూర్ మండల కేంద్రంలోని విత్తనాలు మరియు ఎరువుల దుకాణాలలో నంగునూర్ ఏ వో గీత మేడం రాజగోపాల్ పేట్ యస్ ఐ తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఏ వో గీత మాట్లాడుతూ నకిలీ విత్తనాలు పురుగు మందులను విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, రైతులు ఎరువులు విత్తనాలు పురుగు మందులను కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే 100 కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజగోపాల్ పెట్ ఎస్ ఐ వివేక్ మరియు నంగునూర్ మండల వ్యవసాయ అధికారి గీత హాజరయ్యారు.




# ఉద్యమకారుల హామీలను అమలు చెయ్యాలి

**టియు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి**


**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.బుధవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సిద్దిపేట జిల్లా సన్నాహక సమావేశం జర్నలిస్ట్ పుట్ట రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టీయు జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి,మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారని, మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. మిగిలిన ఉద్యమకారులు, శారీరకంగా, వృత్తి రిత్యా ఆర్థికంగా ఎంతో నష్టపోయినారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోనే ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, ప్రతి నెల 30 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా కమిటిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డొలక్ యాదగిరి, కళాకారులు మహమ్మద్ జహంగీర్,టీయు జేఏసీ నాయకులు గుండ యాదగిరి, గందమల్ల శ్రీనివాస్,గుండమల్ల శ్రీనివాస్,ఏలూరి బాబు,రాజేంద్ర ప్రసాద్, గంగి రాజు,విజయలక్ష్మి, అరుణ,కమల,చంద్రకళ, పెంట సత్యనారాయణ,కొత్త రామచంద్రం,బాలయ్య,చంద్రమౌళి ,గిరిపల్లి మల్లేశం,భాగ్య, కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ఆర్ద్రా మహోత్సవం మల్లికార్జునుడికి అన్నాభిషేకం

**సిద్దిపేట పవర్ కొండపాక జులై 24:**

సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో బుధవారం వారం నాడు ఆర్ద్రా మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా సంతాన మల్లికార్జున స్వామివారికి సంతాన పాశుపత అభిషేకం శ్రీ విజయదుర్గామాతకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సంతాన పాశుపత హవనం పూర్ణాహుతి జరిగాయి.మోహనకృష్ణ శర్మ వేదవ్యాస్ శర్మ లక్ష్మణరావు వైదిక కార్యక్రమం నిర్వహించారు. మాస శివరాత్రి కూడా కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సంతాన మల్లికార్జున స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు.ఉదయం



6.30 గంటలకుక్షేత్ర గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లఘున్యాస పూర్వకంగా




సంతాన మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు . తదనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్, మర్యాల రవీందర్ నరసింహా రెడ్డి, చీకోటి మల్లిఖార్జున్, సిల్వర్ శ్రీనివాస్ మల్లేశం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## ఆరో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించిన నర్సారెడ్డి

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** కెసిఆర్ ను రెండుసార్లు గెలిపించి ముఖ్యమంత్రిని చేస్తే గజ్వేల్ పట్టణంలో అభివృద్ధి జాడలేదని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులలో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యమైన పనులు చేపట్టలేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గత పాలనపై ఘాటుగా విమర్శలు చేశారు.బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోపు సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ లో పర్యటిస్తారని గజ్వేల్ నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు ముఖ్యంగా మల్లన్న సాగర్ పూర్నిర్వాసితుల సమస్యలు ఇప్పటికే సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లలో ఆర్టీసీ బస్సు స్టాండ్లను నెల రోజుల్లో ప్రారంభిస్తామని రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పట్టణ అధ్యక్షుడు మోన గారి రాజు రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా రేగొండ , సయ్యద్ మతిన్ వైద్ ఖాన్ ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, జోగిని అజార్ లక్ష్మణ్ బడే సత్యనారాయణ జంగం రమేష్ గౌడ్,షాహిద్, మన్నే అరుణ్ కుమార్ శ్రావణ్ కుమార్ షకీల్ ప్రేమ్ కుమార్ హసన్ పాషా పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మిక దాడులు

**వ్యవసాయ అధికారి**
**యూ. వసంత రావు**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలంలోని మిల్క్ సెంటర్లు, పాతర గడ్డి యూనిట్ పెట్రోల్ బంక్ లను మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆధ్వర్యం లోని మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పెట్రోల్ బంకుల్లో అమ్ముతున్న అదబ్లూ నిల్వలను రికార్డులను పరిశీలించారు. అంతేకాకుండా మిల్క్ చిల్లింగ్ సెంటర్లను, ఆలీ రాజ్ పేట లోని పాతర గడ్డి తయారు చేస్తున్న కంపెనీని సందర్శించి యూరియాను ఉపయోగిస్తున్నారో లేదని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అధికారి, సిద్ధిపేట ఆదేశాలను సారం మండల టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక దాడులు నిర్వహించి యూరియా ను రైతులు పొలాలకు కాకుండా వేరే ఏ విధమైన కంపెనీలు ఉపయోగిస్తున్నాయా అని తనిఖీలు నిర్వహించామని, ఈ తనిఖీలలో ఎలాంటి యూరియా నిల్వలు లేవని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న యూరియాను రైతులు పొలాలకు తప్ప మరి ఇతర అవసరాలకు ఉపయోగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ దాడుల్లో ఏ యస్ ఐ వెంకటరమణారెడ్డి కానిస్టేబులు లింగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో CMRF చెక్కు అందచేత

**చేర్యాల, జూలై 23 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజు గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 15,000 రూపాయల విలువ గల చెక్కును అందించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అందించాడు, ఈ సందర్భంగా జింకల పర్వతాలు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పని చేస్తున్నారు అని, ఆయన పని చేయలేని పరిస్థితి లో ఉన్న కూడా ప్రజల పనులు ఎక్కడా కూడా ఆపడం లేదు అని తెలిపారు..ఈ సందర్భంగా రాజు గౌడ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రం, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు..



## పెద్ద గుండవెల్లి గ్రామంలో యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన దుబ్బాక ఎస్సై కీర్తి రాజు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 23 ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో పాత బస్టాండ్ వద్ద యువకులకు 18 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే తన బైకులు తల్లిదండ్రులు ఇవ్వాలని మైనర్లకు బైకులు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ కీర్తి రాజు తెలిపారు. గ్రామములో సీసీ కెమెరాలు నిర్వహించే విధంగా, గ్రామపంచాయతీలో దొంగతనాలు జరగకుండా కాపాడుకుందాం అని ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీస్ స్టేషన్కు తెలిపాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎస్సై కీర్తి రాజు సూచించారు. హెల్మెట్ ధరించి లైసెన్ పొంది ఉండాలని ప్రాణాలు కాపాడుకోవాలని ఆక్సిడెంట్లకు దూరంగా ఉండాలని తాగి వాహనం నడపరాదని నడిపిస్తే డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికితే కేసులు నమోదు చేస్తామని, యూరియా కొరత ఉండకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,, 26వ తేదీన ఆర్య వైశ్య భవనంలో ఉచిత క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏవైనా సమస్యలు ఉంటే ఫ్రీగా ఉచిత క్యాంపులోడాక్టర్లకు హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఎస్సై కీర్తి రాజు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హరి సింగ్ కానిస్టేబుల్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు..

**యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్సై**

**దుబ్బాక,సిద్దిపేటపవర్న్యూస్జూలై23:** ప్రతినిధి మైనర్లకు బైకులు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ కీర్తిరాజ్ తెలిపారు. బుధవారం దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో పాత బస్టాండ్ వద్ద యువకులకు 18 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే తన బైకులు తల్లిదండ్రులు ఇవ్వాలని గ్రామములో సీసీ కెమెరాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని, గ్రామపంచాయతీలో దొంగతనాలు జరగకుండా కాపాడుకుందాం అని ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే పోలీస్ స్టేషన్కు తెలిపాలని అన్నారు. హెల్మెట్ ధరించి లైసెన్ పొంది ఉండాలని ప్రాణాలు కాపాడుకోవాలని ఆక్సిడెంట్లకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదని... నడిపినాట్లైతే డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు యూరియా కొరత ఉండకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతు లకు సూచించారు. ఈ నెల 26వ




తేదీన ఆర్యవైశ్య భవనంలో ఉచిత క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏవైనా సమస్యలు ఉంటే ఉచిత క్యాంపులో డాక్టర్లకు హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఎస్సై కీర్తి రాజు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హరిసింగ్, కానిస్టేబుల్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలి..!

**పి ఆర్ సి ని, పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి - యూఎస్ పిసి**

**దుబ్బాక,సిద్దిపేటపవర్న్యూస్జూలై23:** ప్రతినిధి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్ పిసి )ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు అమ్మన నర్సింహా రెడ్డి, శివాజిలు మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్ని రకాల క్యాడర్లో ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారీ 2 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సి నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలనీ కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ అన్నారు.5571 ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు ప్రకటించాలి, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి, జీవో నెంబర్ 25 ను సవరించాలి, ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని , పెండింగ్లో ఉన్న 5 డి ఏ లలో కనీసం 2 ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు తోపాటు పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని , బేసిక్ పే ప్రకటించాలని , మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని , కుల గణన సర్వేలో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులకు రెమినరేషన్స్ ఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు రవీందర్ రెడ్డి, రాములు, జయాకర్ రెడ్డి, సాధక్ పాష తదితరులు పాల్గొన్నారు.



## కింగ్ స్టన్ బిఎడ్, డి. ఎడ్ కళాశాలలో ఘనంగా బోనాలు ఉత్సవం....

సిద్దిపేట పొన్నాల శివారులో గల కింగ్ స్టన్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు బుధవారం బోనాల పండుగను ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం తయారుచేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి విద్యార్థులు పోతురాజుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ అనంత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఆషాడ మాసంలో జరుపుకునే పండగ బోనాల పండుగ అని అన్నారు. బోనాల పండగ ప్రాముఖ్యతతో పాటు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, జైపాల్ రెడ్డి, లక్ష్మణ చారి , జయ, రెడ్డి, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా " ఎల్లమ్మ " సన్నిధిలో చండీ హోమం..!

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 23: ప్రతి నిధి** దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో చండీ హోమ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు, వేద పండితులు మణికంఠ ఆధ్వర్యంలో శర్మనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నో మహిమలు ఉన్న అమ్మ వారి సన్నిధిలో చండీ హోమాన్ని చేయడం పట్ల అనుకున్న కోరికలు తీరడంతో పాటు గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, గ్రామ ప్రధాన అర్చకులు సరస్వతి రామ్మూర్తి పంతులు, అయోధ్య రామ శర్మ, సంధ్యారాణి శశిధర్ శర్మ, సాయి కుమార్ శర్మ, వినయ్ శర్మ, చండీ ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాకలో 26న మెగా హెల్త్ క్యాంప్

**ఉచిత హెల్త్ క్యాంప్ ను మిరుదొడ్డి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 23 ప్రతినిధి**

మిరుదొడ్డి: మండల కేంద్రంలోని మెగా హెల్త్ క్యాంప్ పోస్టర్లను ఆవిష్కరించారు. అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 26 శనివారం రోజున ఆర్యవైశ్య భవన్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు అస్క స్వామి మాట్లాడుతూ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో లో భాగంగా గుండె శాస్త్రం, ఎముకల విభాగం, నేత్ర వైద్యం, గైనకాలజీ, దంత వైద్యం, మెదడు నరాల శాస్త్రం, శిశు వైద్యం, మొదలైన క్యాంపులు కిమ్స్, లిటిల్ వన్, మొదలగు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికిగాను మిరుదొడ్డి మండల చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క హెల్త్ క్యాంప్ లో దాదాపు పది రకాలైన వ్యాధులకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మెడిసిన్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొట్టం బైరయ్య, పొడేటి మహేందర్, నక్క స్వామి, రంగనమైన మల్లేశం, ఉస్కె కనకయ్య, బెండం శ్రీకాంత్, ర్యాకం బాలమల్లు, ర్యాకం మల్లయ్య, పోడేటి రాజు, స్వామి,వెంకట్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు పరిశుభ్రమైన వాటర్ ప్లాంట్ అందజేత

**కీ.శే. మాంకాల బిక్షపతి జ్ఞాపకార్థం మొదటి వర్ధంతి సందర్భముగా అందజేసిన వారి కుటుంబ సభ్యులు.**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో :**

స్థానిక పారుపల్లి హై స్కూల్ విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగు నీరు అందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సార్ గారు కోరగా పాఠశాల పూర్వ విద్యార్థి డా. మాంకాల నవీన్ కుమార్ తన తండ్రి మొదటి వర్ధంతి సందర్భముగా అలయన్స్ క్లబ్ మాతృశ్రీ ఆధ్వర్యములో వారి కుటుంబ సభ్యులతో కలిసి RO వాటర్ యూనిట్ ని పాఠశాలలో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భముగా అసోసియేషన్ ఆఫ్ అలియాన్స్ క్లబ్ జిల్లా 162S రీజియన్ వన్ రీజియన్ చైర్ పర్సన్ శ్రీమతి మాంకల నాగరాణి మాతృశ్రీ క్లబ్ అధ్యక్షురాలు మాంకాల సుప్రియ గార్లు మాట్లాడుతూ మా మామయ్య కీ.శే. మాంకాల బిక్షపతి గారు బ్రతికున్నపుడు ఎదుటివారికి సహాయం చేయాలనే తపనతో జీవనం సాగించారని అతని పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరే విధముగా పేదలకు విద్యార్థులకు స్వయం ఉపాధి తగిన పరికరాలను అందజేయాలని మా కుటుంబం నిర్ణయించుకుంది అని అందులో భాగముగా ఈ రోజు ఈ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందించాలని RO వాటర్ యూనిట్ ని అందజేశాము అని ఈ అవకాశం కల్పించిన పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ఛైర్మెన్ బెజుగం ఆత్మరాములు జిల్లా 162S గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ గార్లు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల శ్రద్ధతో వారి బాగు కోసం పరిశుభ్రమైన త్రాగు నీరు కోసం RO వాటర్ యూనిట్ అందించడం చాలా అభినందనీయం అని కీ.శే. మాంకాల బిక్షపతి వారి కుటుంబ సభ్యులకు ప్రేరేపణ కలిగించి విద్యార్థులకు అవసరమయ్యే వాటికి సహకారం అందిస్తాము అని SSC లో ఉత్తమ ఫలితాలను పొందిన వారికి మెడల్స్ కూడా అందజేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో క్లబ్ సభ్యులు దాతల కుటుంబ సభ్యులు మాంకాల బాలమణి, సంతోష్ కుమార్, మణికంఠ, సౌమ్య, నితీష్ కుమార్, భార్గవి, నిశ్చిత్ కుమార్, స్ఫూర్తి, సమీక్ష, సంప్రిత, ఆర్యనాథ్, రమేష్, రాజమణి, వరలక్ష్మి. అంజమ్మ సుభద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..